మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | గురువారం 3 ఏప్రిల్ 2025 | వెల : 2-00



## వక్ఫ్ బిల్లుకు
# లోక్‌సభ ఓకే

- అనుకూలంగా 288 ఓట్లు.. వ్యతిరేకంగా 232
- ప్రతీ సవరణ మీద ఓటింగ్‌కు పట్టుబడిన విపక్షాలు
- అర్ధరాత్రి దాటాక అన్ని సవరణలపై ఓటింగ్‌తో ఆమోదం
- వక్ఫ్ బిల్లు పేరును 'ఉమీద్'గా మార్చిన కేంద్రం
- ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 40 అత్యంత క్రూరమైనది
- దాంతో ఏ భూమినైనా తమదేనని
- వక్ఫ్ బోర్డు ప్రకటించవచ్చు
- అలాంటి దారుణమైన సెక్షన్‌ను రద్దు చేశాం
- లేదంటే పార్లమెంటు కూడా వక్ఫ్ ఆస్తే అంటారు!
- జేపీసీ చేసిన అనేక సిఫారసులను పొందుపర్చాం
- పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను వినియోగించాలి
- బిల్లుపై చర్చలో మైనారిటీ వ్యవహారాల మంత్రి రిజిజు
- బిల్లు రాజ్యాంగ విరుద్ధం: కాంగ్రెస్
- ముస్లింలకు న్యాయం చేసేందుకే బిల్లు: అమిత్ షా
- బిల్లు ప్రతులను చించివేసిన మజ్లిస్ ఎంపీ ఒవైసీ



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకలను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

## నూతన ఆవిష్కరణల
# హబ్‌గా అమరావతి



- అమరావతిని క్వాంటమ్ వ్యాలీని చేయడమే లక్ష్యం
- రాష్ట్రం నుంచి కొత్త పారిశ్రామికవేత్తలు రావాలి
- స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్ హబ్‌లకు టాటా పేరు
- ఇన్నోవేషన్ కేంద్రాలతో భాగస్వామ్యం అవ్వండి
- ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్ సంకల్పం నిజం చేయండి
- ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లతో లక్ష ఉద్యోగాలు
- రాష్ట్రంలో 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి
- పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కండి
- పారిశ్రామికవేత్తలు, మేధావులకు సీఎం పిలుపు
- సచివాలయంలో ఇన్నోవేషన్ హబ్‌లపై భేటీ
- వీసీ ద్వారా పాల్గొన్న టాటా గ్రూప్ చైర్మన్
- వయో వృద్ధుల కోసం 'పీఎంజేఏవై'
- 70 ఏళ్లు దాటిన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**అమరావతి స్వర్ణసాగరం**

కొత్త ఆవిష్కరణలకు వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా చేసినట్లుగానే.. నేడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మార్చడమే తన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను తీర్చిదిద్దేందుకు, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామికవేత్తలు రావాలని.. నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్‌గా మారాలని ఆకాంక్షించారు. అందరిలోనూ స్ఫూర్తిని నింపేందుకే ఇన్నోవేషన్ హబ్‌లకు రతన్‌టాటా వంటి గొప్పవ్యక్తి పేరు పెట్టామని వెల్లడించారు.


# వైసీపీ అంతా నాశనం చేసింది..

- మంత్రి నారాయణ సీరియస్
- గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది'
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసింది
- గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేది
- మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నాం



**స్వర్ణసాగరం విజయవాడ**

దేశంలోనే మొట్టమొదటిసారిగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుజనా సర్వీస్ సెంటర్ మంత్రి నారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వాహనాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'సుజనా చౌదరి 2004 నుంచి నాకు పరిచయం. కేంద్ర మంత్రిగా ఆయనకు అపారమైన అనుభవం ఉంది. సుజనా ఫౌండేషన్ ద్వారా సుజనా మిత్రను ప్రారంభించినందుకు నా అభినందనలు. ఒక నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదర్శ నియోజకవర్గంగా చేసేందుకు తపన పడుతున్నారు. 2014-19లో ఇదే శాఖకు - మిగతా 3లో



## మరింత మంది భక్తులకు
# అవకాశం కల్పించేలా

- తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష
- గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్
- పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష
- టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చ



## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన
# నాగబాబు

- సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నేడు నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు


# హ్యాట్సాఫ్..

- మీ నిబద్ధతకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ
- కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసింది
- "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది
- రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని
- నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను.



**స్వర్ణసాగరం గుంటూరు**

వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల నోట్లోకి నాలుగు ముద్దలు వెళ్లేవని.. కానీ కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో బుధవారం తాడేపల్లిలోని కేంద్రకార్యాలయంలో భేటీ అయిన ఆయన.. ఈ సందర్భంగా కూటమి అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వాళ్ల తెగువను అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల - మిగతా 3లో



## కాళ్ల బేరానికి
# మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్‌లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఓకే

**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు-2024ను లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ఆందోళనకు దిగాయి. వారి నిరసనల నడుమ బుధవారం కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. వక్ఫ్ బిల్లు పేరును ‘యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ-ఉమీద్)’గా మార్చినట్లు వెల్లడించారు. సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ) చేసిన అనేక సిఫారసులను కూడా బిల్లులో పొందుపర్చినట్లు తెలిపారు. జేపీసీ సిఫారసులను బిల్లులో చేర్చలేదన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమన్నారు.

ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని విమర్శలు గుప్పించారు. బిల్లుపై అర్ధరాత్రి వరకూ అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. అనంతరం మూజువాణీ ఓటుతో ‘ఉమీద్’ను ఆమోదించేందుకు స్పీకర్ ప్రయత్నించారు. అందుకు విపక్షాలు అభ్యంతరం తెలపడంతో ఓటింగ్ జరిపారు. అనుకూలంగా 226, వ్యతిరేకంగా 163 ఓట్లు వచ్చాయి.

విపక్ష సభ్యులు తాము ప్రతిపాదించిన ప్రతి సవరణపైనా ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. అన్ని సవరణలపై ఓటింగ్ జరపడంతో ఆమోదం లభించేసరికి అర్ధరాత్రి దాటింది. బిల్లుపై చర్చ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. ఈ బిల్లు మతానికి సంబంధించినది కాదని, కేవలం ఆస్తుల విషయాలకు సంబంధించినదేనని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లులోని అత్యంత క్రూరమైన సెక్షన్ 40 రద్దు కానుందన్నారు. ఈ సెక్షన్ కారణంగా ఏ భూమినైనా తమదేనని ప్రకటించుకునే హక్కు వక్ఫ్ బోర్డు, ట్రైబ్యునల్‌కు ఉందని.. దీన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంతటి దారుణమైన సెక్షన్‌ను తాము తొలగించామని చెప్పారు. కొందరు ప్రతిపక్ష నేతలు చెబుతున్నట్లుగా ముస్లిం వర్గాలకు చెందిన ఏ భూమినీ తాము లాగేసుకోబోమని స్పష్టం చేశారు. “పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు హక్కులు దక్కుతాయి.

ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి అధికారి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం” అని రిజిజు స్పష్టం చేశారు. “బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. తాజా బిల్లును పరిశీలించిన జేపీసీకి అభినందనలు. ఈ బిల్లు తీసుకురాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు” అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ అన్నారు. దానికి స్పందనగానే రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు ఈ బిల్లు తోడ్పడుతుందని, వక్ఫ్ ఆస్తులన్నీ డిజిటల్ పోర్టల్‌లో ఉంటాయని, ఎవరూ ఆక్రమించేందుకు ఆస్కారం ఉండదని రిజిజు చెప్పారు. బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

**దౌర్జన్యపూరితం: కాంగ్రెస్**

వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బిల్లును వ్యతిరేకించారు. కేంద్రం దౌర్జన్యపూరితంగా బిల్లును తెస్తోందని ఆరోపించారు. సభలో ప్రవేశపెట్టే బిల్లుకు సవరణలు ప్రతిపాదించే హక్కు సభ్యులకు ఉంటుందన్నారు. సవరణలకు కనీస సమయం ఇవ్వకుండా హడావుడిగా ప్రవేశపెట్టారని ఆక్షేపించారు. మోదీ సర్కారు ఆరెస్సెస్ అజెండాను అమలు చేస్తోందని విమర్శించారు. లోక్‌సభలో కాంగ్రెసపక్ష ఉప నేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బిల్లు కేవలం పాలనాపరమైన మార్పులకు సంబంధించినది కాదని.. మైనారిటీ వర్గాలను అవమానించడం, భారత సమాజాన్ని విభజించడమేనని చెప్పారు.కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తిప్పికొట్టారు. “జేపీసీ వేయాలన్నదే మీరు. కమిటీ సూచించిన మార్పులుచేర్పులను అంగీకరించకపోతే జేపీసీని ఎందుకు ఏర్పాటు చేయమన్నారు” అని ప్రశ్నించారు.

వక్ఫ్ భూముల విషయంలో అవినీతిని అడ్డుకొని, పేద ముస్లింల భూమిని కాపాడడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. వక్ఫ్ అంటే అరబిక్‌లో అల్లా పేరుతో దానం అని అర్థమని, అది దాతృత్వ కార్యక్రమని చెప్పారు. మీది కాని భూమిని దానం చేయడాన్ని దాతృత్వమని అనరని గుర్తుచేశారు.

**అమిత్ షా, అఖిలేశ్ వ్యంగ్యాస్త్రాలు**

వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. “ప్రపంచంలో అతిపెద్ద పార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోంది” అని బీజేపీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. “అఖిలేశ్ నవ్వుతూ ఓ విషయం చెప్పారు. నేను కూడా అలాగే సమాధానం ఇస్తా. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది. వారి నుంచే అధ్యక్షుడిని నియమించుకుంటారు. కానీ, మేం 12-13 కోట్ల మంది పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు అలాంటిదేం అక్కర్లేదు. ఎందుకంటే మరో 25 ఏళ్లు మీరే పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు” అని షా బదులిచ్చారు.

ముస్లింలపై యుద్ధం ప్రారంభించిన మోదీ సర్కారు: ఒవైసీ

వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును ముస్లింలపై దాడిగా అభివర్ణించారు. మోదీ ప్రభుత్వం మసీదులు, దర్గాలు, మదర్సాలు, ముస్లింల స్వేచ్ఛపై యుద్ధాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని విమర్శించారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగంలోని 14వ అధికరణాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. ఆక్రమణదారులే యజమానులు అయిపోతారని, ముస్లిమేతరులు వక్ఫ్‌బోర్డు పాలనలో భాగస్వాములవుతారని ఆరోపించారు. ఆలయాలు, మసీదుల పేరిట బీజేపీ దేశంలో వివాదాలు సృష్టించాలని చూస్తోంద`న్నారు. ఈ సందర్భంగా ఆయన బిల్లు ప్రతులను చించివేశారు.

**దేశంలో వక్ఫ్ బోర్డు నిర్వహణలోని**
**మొత్తం స్థిరాస్తులు: 8,72,324**
**వాటిలో ముఖ్యమైన ఆస్తుల వివరాలు**

**1) శ్మశానాలు 1,50,569**
**2) దుకాణాలు 1,13,193**
**3) వ్యవసాయ భూములు 1,40,803**
**4) మసీదులు 1,19,280**
**5) ఇళ్లు 92,517**
**6) ప్లాట్లు 64,975**
**7) దర్గాలు 33,502**

# నూతన ఆవిష్కరణల హబ్‌గా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయంలో బుధవారం పలువురు పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.

**నాటి సంస్కరణలతో సత్ఫలితాలు**

భారతీయులు దేశ విదేశాల్లో పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, విదేశీయుల కంటే ఎక్కువగా ఆర్జిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఆ ఎంటర్‌ప్రెన్యూర్లలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ఆ సంస్కరణలు ఇప్పుడు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజనీరింగ్ కాలేజీలు విస్తరించడం, మైక్రోసాఫ్ట్ సహా ఇతర ప్రముఖ కంపెనీలను రప్పించడం ద్వారా హైదరాబాద్ నగర రూపురేఖలు మారిపోయాయని పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీ -వన్ ఐటీ ప్రొఫెషనల్ అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తుచేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా దూరం సమస్య కానేకాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేస్తున్నామని అన్నారు.

**పేదరికాన్ని రూపుమాపడానికే పీ4**

గతంలో తమ ప్రభుత్వం చేపట్టిన పీ3 కార్యక్రమంతో చాలా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని చంద్రబాబు చెప్పారు. ఈసారి పూర్తిగా పేదరికం నిర్మూలనకు పీ4 కార్యక్రమానికి పిలుపు ఇచ్చామన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారు అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమే పీ4 లక్ష్యమని చెప్పారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని



వివరించారు. సమాజంలోని అసమానతలను తొలగించి.. పేదరికాన్ని నిర్మూలించేందుకు అందరూ సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం కోరారు.

**వచ్చే ఐదేళ్లలో 20 వేల స్టార్టపలు**

వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 20,000 స్టార్టపలు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వీటితో ఒక లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో 10 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు వస్తాయన్నారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుందని, గ్రూప్ లీడరుగా టాటా గ్రూప్ ఉంటుందని వివరించారు. ఎల్ అండ్ టి, ఎఎంఎసఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తారని చెప్పారు. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో ఐదు స్పోక్స్ అనుబం?ధంగా ఉంటాయని చెప్పారు. స్పోక్స్ లీడ్ పార్టనర్లుగా అనంతపురానికి జేఎస‌డబ్ల్యూ, తిరుపతికి అదానీ గ్రూప్, విజయవాడకు మేఘా ఇంజనీరింగ్, రాజమహేంద్రవరానికి గ్రీన్‌కో, విశాఖపట్నానికి జీఎంఆర్ స్పోక్స్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయని తెలిపారు.

**చంద్రబాబు ఆలోచనలు ఉన్నతమైనవి**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను పలువురు పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, జీరో పావర్టీకి పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని చెప్పారు. వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఫస్ట్ బ్యాచ్‌కు అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు చెప్పారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వాములం కావాలనుకుంటున్నామని వెల్లడించారు. విశాఖలో జీఎంఆర్ ఐటీ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థల అధినేత జీఎంఆర్ ప్రకటించారు. ఈ సమావేశంలో ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూప్, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్



**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి



**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్దానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షేగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# హ్యాట్రాస్ఫ్..



-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ.. భయాందోళనల ఈ ప్రభుత్వం మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. ప్రజలకు 143 హామీలు ఇచ్చి మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది. నాలుగువేళ్లూ నోట్లోకి పోయే పరిస్థితి ఉండేది. చంద్రబాబు ఇప్పుడు ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. ప్రజల్లోకి టీడీపీ కార్యకర్తలను కూడా పంపే పరిస్థితి ఆయనకు లేదు.

తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. అక్కడ 40వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కాని అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై ఎంపీటీసీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి కనిపిస్తోంది. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?..

**ఎంపీటీసీ, జడ్పీటీసీలతో వైఎస్ జగన్ భేటీ**

.. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో 16కు 16 ఎంపీటీసీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. మరో 9 మంది వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారు. వాళ్లను ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీడీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారు. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటుంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయి. %ూ%-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడు. సమాజంలో ఉన్న 20శాతం పేదవాళ్ల బాగోగులకు 10శాతం మందికి అప్పగిస్తాడంట!. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48శాతం కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఇన్‌కం ట్యాక్స్ కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా?. ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు.

చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు, కాని కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎగరగొట్టడానికి అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటారు. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తుంటారు. రాబోయే రోజులు మనవి. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైఎస్సార్‌సీపీ( అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.%ూ% దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను" అని జగన్ అన్నారు.

# గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు

స్వర్ణసాగరం కనిగిరి

తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్ బుక్ లోకి పేరు ఎక్కిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతు న్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని అన్నారు. ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డి తో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయి లో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతు న్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు గారు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

2019 నుండి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూసారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేసారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బిసి, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేసారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేసా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని ఇప్పటి వరకూ ఆ సైడ్ నుండి సౌండ్ లేదు. దేశం లో ఏ పార్టీ చేయని సాహసం మేం చేసాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టిడిపి. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే .. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సిబిఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వా న్ని ఏర్పాటుచేసుకున్నారు.



రిలయన్స్ ఫౌండర్ ఛైర్మెన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జాం నగర్లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు గారు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీ గారితో చెప్పారు. చంద్రబాబు పై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ గారు టెలికాం రంగంలో పెట్టుబడు లు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మెన్ ముకేష్ అంబానీ గారితో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేష్ అంబానీ గారిని, అనంత్ అంబానీ గారిని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ గారిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తా నని హామీ ఇచ్చాను, కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేష్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన**


ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండ పాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్లో దొంగలు పడ్డారు!

బిట్రగుంట

అర్ధరాత్రి కావస్తోంది! చండీగఢ్-మదురై సూపర్‌ఫాస్ట్ రైలు పరుగులు తీస్తోంది. కొందరు ప్రయాణికులు అప్పటికే నిద్రలోకి జారుకున్నారు. మరికొందరు.. నిద్రపోవడానికి సిద్ధమవుతున్నారు. అంతలోనే.. రైలు ఒక్కసారిగా ఆగింది. క్షణాల్లోనే దోపిడీ దొంగలు చెలరేగిపోయారు. హల్‌చల్ చేశారు! ప్రయాణికులు ఎదురు తిరగడంతో పరారయ్యారు. మంగళవారం అర్ధరాత్రి నెల్లూరు జిల్లా అల్లూరు రోడ్ స్టేషన్ సమీపంలో సినిమా ఫక్కీలో జరిగిన సంఘటన ఇది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... అల్లూరు రోడ్డు స్టేషన్‌కు కిలోమీటరు దూరంలో... ఎగువ మార్గం హౌరా సిగ్నల్ వద్ద రైళ్లను ఆపి దోచుకునేందుకు దొంగలు మాస్టర్ ప్లాన్ వేశారు. దీనికోసం ఏకంగా సిగ్నల్ పని చేయకుండా సాంకేతిక సమస్యను సృష్టించారు. రైలు పట్టాల కట్‌పాయింట్ వద్ద నాణేలు పెట్టి రైలు సిగ్నల్ వ్యవస్థను డ్రాప్ చేశారు. అలాగే... సమీపంలో ఉండే సిగ్నల్ బోర్డులో వైర్లను కత్తిరించి సిగ్నల్‌ను హ్యాక్ చేశారు. మంగళవారం రాత్రి 11.10 గంటల ప్రాంతంలో హౌరా నుంచి బెంగళూరు వెళ్లే సూపర్ ఫాస్ట్ (12863) రైలును ఇలా ఆపేందుకు ప్రయత్నించారు. అప్పటికే... రైలు చాలా వేగంగా ప్రయాణిస్తోంది.

సిగ్నల్ చూసి లోకో పైలట్ బ్రేకులు వేసినప్పటికీ... మూడు నిమిషాల తర్వాత అది అల్లూరు రోడ్డు స్టేషన్‌లో ఆగింది. 11.29 గంటలకు గ్రీన్ సిగ్నల్ పడటంతో హౌరా-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ముందుకు కదిలింది. దీంతో దొంగల తొలిప్రయత్నం విఫలమైంది.



## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...



ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా..

**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు... సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది.

శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ.

## వైసీపీ అంతా నాశనం చేసింది..

-మొదటిపేజీ తరువాయి

నేను మంత్రిగా ఉన్నా. ఇప్పుడు కూడా అదేశాఖకు మంత్రిగా ఉన్నాను. గతంలో మా శాఖలకు బడ్జెట్ ఉండేది పనులు జరిగేవి. ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది' అని తెలిపారు. రోజుకి 135 లీటర్ల నీరు ఇవ్వాలని రూ.5350 కోట్లు తెచ్చేలా 2019 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కింద యాభై శాతం కేంద్రం, యాభై శాతం రాష్ట్రం భరించాలన్నారు. కేంద్రం రూ.250 కోట్లు ఇస్తే... రాష్ట్రం రూ.150 కోట్లు మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేదని తెలిపారు. ఇలా అనేక పథకాలకు నిధులు రాకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇదే పరిస్థితి అవలంబించారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిన నిధులు తెచ్చుకునేందుకు కష్టాలు పడుతోందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో మున్సిపాలిటీలు ఆదాయం కోల్పోయాయన్నారు. స్థానిక సంస్థలు అంటేనే సొంత నిధులతో స్వపరిపాలన చేయాలన్నారు. కానీ మూడు వేలకోట్లు గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. స్థానిక సంస్థల హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. నేడు ఏ మున్సిపాలిటీలో అయినా వచ్చిన ఆదాయం వారే ఖర్చు పెట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. డ్రైనేజీ వర్కులు ఆగిపోతే... సీఎం అదేశాలతో మళ్లీ మొదలుపెట్టామన్నారు. ఉగాది రోజు పీ4ను చంద్రబాబు ప్రారంభించారని.. అదే స్ఫూర్తితో సుజనా చౌదరి తన ఫౌండేషన్ ద్వారా చేయడం గొప్ప విషయమని కొనియాడారు. తాను కూడా ఇతర నియోజకవర్గాల్లో ఈ తరహా సేవలు అందించేలా కృషి చేస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో తాను దుర్భర పరిస్థితులను చూసి చాలా ఆవేదన చెందానన్నారు. ఎమ్మెల్యేగా చాలా చేయవచ్చు అనుకున్నానని.. కానీ అన్నీ చేయలేం అని అర్థమైందన్నారు. 'నా దగ్గరకు వచ్చిన పనులు అన్నీ చేస్తున్నా. ప్రజల సహకారం కూడా చాలా అవసరం. సీఎం రిలీఫ్ ఫండ్, పథకాలు ప్రభుత్వంపరంగా ఇప్పించగలను. ప్రతి పనీ సీఎం, ప్రజాప్రతినిధులే చేయాలని భావిస్తున్నారు. గత ఐదేళ్లలో విధ్వంసం పాలనతో ప్రభుత్వాన్ని దివాళా తీశారు. అసలు వ్యవస్థలను గాడిలో పెట్టడానికే కూటమి ప్రభుత్వం చాలా కష్టపడుతోంది' అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు పీ4 విధానంతో పేదలను ఆర్థికంగా పైకి తెచ్చే కార్యక్రమం చేపట్టారన్నారు. ఈలోగా తన వంతుగా ప్రజలకు ఏం చేయాలని ఆలోచన చేశానని.. తన నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా ముందుంటానని స్పష్టం చేశారు. తాను ఎక్కడ ఉన్నా... నియోజకవర్గం ప్రజలు, అభివృద్ధి గురించి ఆలోచిస్తానన్నారు. గతం మళ్లీ రాదు కాబట్టి.. భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడే పనులు చేస్తామని వెల్లడించారు. మన పదవి ద్వారా ప్రజలకు ఏం చేయాలా అని ప్రజాప్రతినిధులుగా తాము ఆలోచన చేస్తున్నామన్నారు. మేధస్సును దానం చేసేందుకు చాలా మంది నిపుణులు ఉన్నారన్నారు. శ్రమదానం చేసేందుకు చాలా మంది ఉన్నారన్నారు. ధనదానం చేయాలని ఉన్నా అందరూ చేయలేని పరిస్థితి అని చెప్పుకొచ్చారు. ఈ మూడు దానాలను సమన్వయం చేయడమే ఇప్పుడు తమ లక్ష్యమన్నారు. ఓట్ల సమయంలోనే తాము రాజకీయాలు చేస్తామని.. ఇప్పుడు తన, మన అనే బేధం మాకు లేదని... అందరికీ మా సాయం అందిస్తామని చెప్పారు. అసలు ప్రభుత్వాలు ఏ పథకాలు అమలు చేస్తున్నాయో కూడా చాలా మందికి తెలియదన్నారు. వాటిపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని సూచించారు. జీవన ప్రమాణాలు పెంచుకునేలా ముందుకు సాగాలన్నారు. అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే విధానాలను తమ వాళ్లు వివరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్న సమర్థులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వారి మేధస్సు ను నేటి తరానికి పంచాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, అసాంఘిక శక్తులు పెరిగాయన్నారు. సీసీ కెమెరాలు పెడదామంటే అప్పు పుట్టకుండా గత ప్రభుత్వం ముందే తీసుకుందన్నారు. సుజనా ఫౌండేషన్‌తో పాటు, మరికొందరు ముందుకు వచ్చారన్నారు. వారి సహకారంతో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీసులు న్యాయం, ధర్మం చూసి విధులు నిర్వహించాలన్నారు. తప్పు చేసిన వారు అధికార పార్టీ అయినా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు తప్పు చేసినా , అన్యాయం చేసినా తన దృష్ట కి తీసుకురావాలన్నారు. స్థానిక కార్పొరేటర్లు కూడా ముందుకు వచ్చి పని చేయాలని చెప్పామన్నారు. అన్యాయంగా ఉన్న సిఫార్సులను పోలీసులు పట్టించుకోవద్దన్నారు. భవిష్యత్తులో కూడా సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ను శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్



### రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రిలయన్స్, 2.50 లక్షల మందికి ఉపాధి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రియల్ 02

రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ సంస్థ ఏర్పాటుచేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీ, టీఎస్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠితో కలిసి భూమిపూజ చేశారు. దివాకరపల్లి వద్ద 475 ఎకరాల్లో, రూ.139 కోట్ల పెట్టుబడితో, 100 టన్నుల సామర్థ్యంతో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ ను ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పనున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా తొలిప్లాంటుకు బుధవారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్లను స్థాపించనుంది. తద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ దేశంలో 4 సీబీజీ హబ్ లను ఏర్పాటుచేయనుండగా అందులో ఒకటి ప్రకాశం జిల్లాలో ఏర్పా టుచేస్తోంది. ముందుగా ప్లాం ట్ ఆవరణలోకి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్య కర్తలు ఘనస్వాగతం పలి కారు. ప్రతి ఒక్కరికి అభివా దం చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ ముం దుకు సాగారు.ఈ కార్యక్రమంలో మం త్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాలవీరాం జనేయస్వామి, సీఎస్ కె.విజయానంద్, కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్.అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. పాపారావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి, స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం



తవణంపల్లి స్వర్ణసాగరం ఏప్రిల్ 2 :

తవణం పల్లె జిల్లా పరిషత్ప్రాథమికపాఠశాల ఆవరణంలోనిభవితకే ౦ద్రంనందుఆటిజ ఒదినోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా సహితవిద్యఉపాధ్యాయులు దేవేంద్ర హెచ్ఎం దేవరాజు రెడ్డిమాట్లాడుతూ ఆటిజం అంటే ఎవరితోనూ కలవకుండాతమ కుతాముగాఉండిపోవడం ఆటిజం ఒకప్పుడు చాలాతక్కువగా ఉండేదిప్రస్తుతంరోజురోజు కీపెరిగిపోతున్నదిప్రపంచవ్యాప్తంగా ప్రతి 42 మందిలో ఒకరికి ఈ ఆటిజం అనేది వస్తున్నదిఅనిసర్వేలుచెబుతున్నాయిఆటిజంలక్షణాలుఅందరూఒకేలాప్రవర్తించరుసరిగ్గామాట్లాడ కపోవడంమాటలు ఆలస్యం కావడపూర్తిగా వాక్యాలను పలక లేకపోవడంనోటితోచెప్పలేక పోవడంవస్తువులను వేలితో చూపించడంచేసిన పనిని మరలా మరలా చేస్తూ ఉంటారుచిన్న శబ్దాలనైనాతట్టుకోలేకపోవడంమొదలైన లక్షణాలు కలిగి ఉంటారుఈ పిల్లలు అందరూదా దాపుమామూలు పిల్లల మాదిరిగానే కనిపిస్తారుఇలాంటి పిల్లల కొరకు ప్రభుత్వము అతి త్వరలోనేఆర్టిజసెంటర్లను కూడాప్రవేశపెడతారుప్రస్తుతం ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రం ఉన్నది తెలిపారు కార్యక్రమంలో హెచ్ఎం దేవరాజు రెడ్డి ఉపాధ్యాయులు మరియు సహితవిద్యఉపాధ్యాయులు దేవేంద్ర దిలీప్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు

# వైసీపీ నేత సురేష్ ను పరామర్శించిన నూకతోటి రాజేష్

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఏప్రిల్ 02:



నాగలాపురం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎల్.సురేష్ కొద్ది రోజుల క్రితం నాగలాపురం నుండిఊత్తుకోటకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.చెన్నైలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది తన గృహములో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం అందుకున్న సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి. రాజేష్ బుదవారం ఊత్తుకోటలోని సురేష్ గృహానికి చేరుకుని పరామర్శించి త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. నూకతోటి రాజేష్ తో పాటు నాగలాపురం మండల అధ్యక్షుడు అపరంజి రాజు,మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్నదొరై,ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్మికుల అధ్యక్షుడు బీరేంద్ర వర్మ,భాను ప్రకాష్ రెడ్డి,గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సన్నాల సంబురాలు

### - కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాము

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 02





సీరోల్ మండలం అందనాలపాడు తెల ంగాణ వ్యాప్తంగా తెల్లరే షన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ షు రూ అయింది.దీంతో సీరో ల్ మండలంలో సన్నబి య్యం సంబరాల వాతా వరణం నెలకొ ంది.కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానో తు రాము నేతృత్వంలో అందనాలపాడు పరిధిలో డీలర్లు తమాషా రావు,వస్త్రం 25,26 ప్రజా పంపిణీ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎమ్మెల్యే రామచ ంద్రనాయక్ ఆదేశాలకు అనుగుణంగా ఊరూరా సన్నాల సంబరాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పేద,ధనిక అనే భావన ఉండొద్దనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన సన్న బియ్యం అందజేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.పేద వాళ్ల దొడ్డు బియ్యం,ధనికులు సన్న బియ్యం తింటారనే అపోహలు పోగొట్టాలని రేషన్ ద్వారా ఈ సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రారంభించిందని తెలిపారు.అంతే కాకుండా రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారనే సంతోషం ఎక్కువ ఉందన్నారు.రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నారు.దేశంలో మరెక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతుందని ఆయన తెలిపారు.లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,ఎంపీ బలరాం నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవింద వెంకన్న,ఉపాధ్యక్షులు గొర్రె నాగేశ్వరరావు,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మండల యూత్ ప్రెసిడెంట్ హుస్సేన్,ఆంగోత్ నాగేశ్వరరావు,నునావత్ అమర్ సింగ్,బానోతు బద్దు, బాల్నేని శ్రీను,బానోతు ఉపేందర్,మేకల సత్యం, నాగేష్,ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం పై ధన్యవాదాలు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు స్వర్ణ సాగరం, ఏప్రిల్ 2:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమశిక్షణతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శులకు, పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.

# ఛలో కదిరి విజయవంతం చేయండి

### - ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 2

మడకశిర పట్టణంలో బుధవారం ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీన అనగా గురువారం రోజు కదిరి పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయం ఎదుట ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వక్ఫుసవరణబిల్లు కు వ్యతిరేకం గా నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి పనులను ముమ్మరం చేయాలి



స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 02:

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను ముమ్మరం చేసి కూలీలకు పనులు కల్పించాలని ఏపీఓ చిన్నయ్య అన్నారు. మండల శ్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులను ముమ్మరం చేసి కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలని తెలియజేశారు. గ్రామాల్లో ఆయా సర్పంచ్ ల ఆధ్వర్యంలో పనులను గుర్తించి ఆమోదం తెలిపిన తర్వాత పనులను ప్రారంభించాలని చెప్పారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలన్నదే ధ్యేయంగా సిబ్బంది పని చేయాలన్నారు. కూలీలు చేసిన పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి టెక్నికల్ అసిస్టెంట్లు బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కూలీలకు పనులు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో కూలీలు సంఖ్యను పెంచి ప్రతిరోజు పనులు కల్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఏలు శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన ప్రాణాలు మన చేతిలోనే ఐరాల ఎస్సై నరసింహులు

### వాహనాలు నిదానంగా నడపండి నిండు నూరేళ్లు జీవించండి

### వేగమైన ప్రయాణం వద్దు నిధానమైన ప్రయాణం

### ముద్దు ఐరాల ఎస్సై నర్సింహులు

ఐరాల ఏప్రిల్ 2 స్వర్ణ సాగరం



వాహనదారులకు పలు సూచనలు సలహాలు తెలియజేసిన ఐరాల ఎస్సై నరసింహులు. ఐరాలలో బుధవారం వాహనదారులకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడింగ్ చేయరాదని, 108 వాహనానికి దారి ఇచ్చి ప్రాణాలు కాపాడాలని, మనమల్ని నమ్ముకుని ఇంటివద్ద తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు, అన్నదమ్ములు , స్నేహితులు,ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు నడపాలని, వాహనాలు నెమ్మదిగా నడపాలి నిండు నూరేళ్లు జీవించాలి అని , వేగమైన ప్రయాణం వద్దు, నిదానమైన ప్రయాణం ముద్దు అని తెలియజేశారు, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పిస్తున్నామని ఐరాల ఎస్సై నరసింహులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐరాల పోలీస్ స్టేషన్ సిబ్బంది వాహనదారులు ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం





### సమస్యల పరిష్కరించడం లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం ధ్యేయం

### వెంకటరెడ్డి పాలెం లో రూ 22 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

### టిడిపి సీనియర్ నాయకులు ఎద్దుల సుధాకర్ రెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 02:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోని సీఎం నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమవు తుందని టిడిపి సీనియర్ నాయకుడు ఎద్దుల సుధాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, మాజీ ఎంపీ, సుళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం చొరవతో ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం గోదాము చుట్టుప్రక్కల రూ. 22 లక్షలతో బుధవారం సీసీ రోడ్లు ను ప్రారంభించడం జరిగి ంది. వర్షాకాలంలో రైతులు సమస్యలను దృష్టిలో ఉంచుకొని అంతర్గత రహదారులు అభివృద్ధి చేసేందుకు సిసి రోడ్లు మంజూరు చేయాలని టిడిపి నాయకులు ఎద్దుల సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు విన్న వించడం జరిగింది. రైతుల పండించిన ధాన్యం నిలువ చేసేందుకు నిర్మించిన గోదాము కు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్న నేప థ్యంలో రూ. 22 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం కోసం ప్రతి పాదనను తయారు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నిధులు మంజూరు కావడంతో సిసి రోడ్లను నిర్మించడం ప్రారం భించారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే రైతులు ఇలాంటి ఇబ్బందులు ఉండవని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రై తుల సమస్యలు గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిర ంతరం కృషి చేస్తుందని కొనియాడారు. బడుగు బలహీన వ ర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తు ందని చెప్పారు. సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. గోదాం చుట్టూ సిసి రోడ్లు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీ లకు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మీ ఎమ్మెల్యేగా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటా

## ప్రతి సమస్యను పరిష్కరించేలా పని చేస్తా

### గ్రీవెన్స్ డేలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ వెల్లడి

ఐరాల ఏప్రిల్ 2 స్వర్ణ సాగరం

ఐరాల మండలం,పూతలపట్టు ప్రజల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకుని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బుధవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయంలో నిర్వహించి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే కి తెలియజేశారు. ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా ఆలకించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మరికొన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించి, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మొత్తం 200లకు పైగా విన్నతులు అందాయి. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, యువత ఉద్యోగ అవకాశాలు, శ్మశాన స్థలానికి దారి తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి ప్రతి ఒక్క సమస్య పరిష్కరించేలా పని చేస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడమే ప్రజా ప్రతినిధిగా తన మొదటి భాధ్యత అని అన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలు నేరుగా పరిష్కరించే భాగ్యం దక్కిందని ఆయన పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో నుండి ఎన్నో సమస్యలతో మా వద్దకు వచ్చిన వారి కష్టం వినడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతుందా లేదా అనేది ఆరా తీస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనేది లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని,



ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతగా వ్యవహరించి సత్వర పరిష్కారాలు చూపేవిధంగా పని చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. నా నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకుండా చూడడం నా ప్రథమ కర్తవ్యం అని చెప్పిన ఆయన. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారు నన్ను నేరుగా సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు న్యాయం చేయడంలో ఎవరికీ వత్తాసు పలికేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంక రబ్బీ, బంగారుపాళ్యం ప్రధాన కార్యదర్శి జనార్థన్ గౌడ్, బంగారుపాళ్యం క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు , నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవలు అందించడమే జీవిత లక్ష్యం..







## ప్రముఖ పారిశ్రామికవేత్త చాకదం గౌరీ శంకర్..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 2.

పేద ప్రజలకు సహృదయంతో సేవలు అందించడమే జీవిత లక్ష్యం అని ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవా రత్న, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ చాగనం భాస్కరరావు వెల్లడించారు. బుధవారం పెళ్ళకూరులోని చాగణం ట్రస్ట్ ప్రాంగణంలో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య బృందంచే మెగా ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్ళకూరు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వ్యాధిగ్రస్తులు వైద్య శిబిరానికి విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు కంటి అద్దాలు అందుకున్నారు. వైద్యుల సలహా మేరకు శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని తిరుపతికి తరలించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు పేద విద్యార్థులకు చేయూత ఉచిత టైలరింగ్,కంప్యూటర్ శిక్షణ, ఉచిత డ్రైవింగ్ తో పాటు గ్రామీణ రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం ట్యాంకర్లతో త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. అలాగే వివాహాది శుభకార్యాలకు ఉచితంగా వికాస్ కన్వెన్షన్ సెంటర్ ను, అత్యవసర సమయంలో వైకుంఠ రథం బాడీ ఫ్రెజర్ ఎలాంటి రుసుము లేకుండా ఉచితమైన సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. లలితమ్మ కంటి వెలుగు కింద12168 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. 1960మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు పేర్కొన్నారు. మొత్తం21 మండలాలలో 30 వేలకు పైగా రక్త నమోనాల సేకరించి, ఉచితంగా రక్త పరీక్షలు చేసి పేదలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ట్రస్ట్ ప్రాంగణంలో ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా705 మందికి టైలరింగ్, 643 మందికి డ్రైవింగ్, 150 మందికి మగ్గం వర్క్, 325 మందికి కంప్యూటర్ శిక్షణ ఉచితంగా అందించిన ఘనత చాగణం ట్రస్ట్ కే దక్కిందన్నారు. ఇప్పటికే రెండు వందలకు పైగా వివాహాలు చేసుకునే అవకాశం వికాస్ కన్వెన్షన్ సెంటర్ ద్వారా కల్పించడం జరిగిందన్నారు. దివంగులకు ట్రై సైకిళ్ల, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, పలు జిల్లాల్లో ఊరోర బెంచీలు ఏర్పాటు చేయడం మరో గొప్ప విశేషం అన్నారు. తల్లిదండ్రుల పేరుతో ఏర్పాటు చేసిన చాగడం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అనునిత్యం పేదలకు, సామాన్య ప్రజలకు సహృదయంతో సేవలందించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీఈఓ సీతారామయ్య, ఏవో కృష్ణ, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల యోగా ఛాంపియన్షిప్ లో తేజశ్రీ కి సర్టిఫికెట్ ప్రదానం


Govt of A.P. Dept of School Education

SCHOOL GAMES FEDERATION OF ANDHRA PRADESH

2024 - 2025

(Affiliated to school Games Federation of India)

68TH AP SGF INTER DISTRICT YOGA CHAMPIONSHIP

(U 14 - 17 Years Boys & Girls)

Organised by : ZPHS SRIKOLANU A.S PETA (M), SPSR NELLORE

PARTICIPATION CERTIFICATE

This is to Certify that Mr/Miss K. TEJA SREE

Son / Daughter of Sri K.L. KRISHNAMRAJU Studying in Class VII

School / College ZPHS (G) KUPPAM District CHITTOOR

Whose Date of Birth is 17.07.2013 and Participation in the 68th A.P. SGF Inter District Yoga Championship Cum State Team Selection Trails Under 14-17 Years Boys / Girls Held at DCR ZP HS Dargamitta, Nellore from 02-11-2024 to 03-11-2024

THOMAS PETER, Organising Secretary — Observer - I, SGFAP — Observer - II, SGFAP — R. Balaji Rao, Deo & President, SGF, SPSR NELLORE

కుప్పం, స్వర్ణసాగరం:

అంతర్ జిల్లా ల యోగా ఛాంపియన్షిప్ లో తేజశ్రీ కి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. బుధవారం ఈ సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా తేజశ్రీని పలువురు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ గేమ్స్ నిర్వహించిన అంతర్ జిల్లాల యోగ చాంపియన్షిప్లో తేజశ్రీ పాల్గొన్నారు. కే ఎల్ కృష్ణంరాజు కుమార్తె తేజశ్రీ కుప్పం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏడవ తరగతి చదువుతోంది. 14 నుంచి 17 వయసు కలిగిన విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో నిర్వహించగా తేజశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తేజశ్రీని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర బాబు,పి.ఇ.టి, ఉపాధ్యాయులు పుష్ప,సునీత, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం స్వర్ణ సాగరం

ఈరోజు జీలుగుమిల్లి మండలం, తాటి ఆకులగూడెం పంచాయతీ ఆఫీస్ వద్ద రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొనటం జరిగింది వారే స్వయంగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వాటి పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిని ఆదేశించటం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పంచాయతీ ప్రెసిడెంట్ వనమా రాంబాబు, ఎమ్మార్వో ఉదయ్, రీసర్వే డిటి పెద్ది రాజు, చిర్రి శ్రీను, కోల మధు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కక్కే నాగరాజ ని సన్మానించిన తిరుమల హరినాథ్



ఐరాల, ఏప్రిల్ 2 స్వర్ణ సాగరం

పదవీ విరమణ పొందుతున్న కక్కే నాగరాజని సన్మానించిన తిరుమల హరినాథ్. బుధవారం కల్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర పాఠ్య ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న కక్కే నాగరాజ కి శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలతో ఘనంగా సన్మానించిన ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ . ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి సేవలందించారు. కక్కే నాగరాజ పలు పాఠశాలలో విధులు నిర్వహించి ఎంతోమంది తల్లిదండ్రుల మన్ననలు పొందిన వ్యక్తిని ఎంతోమంది విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్ది ఉపాధ్యాయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. తోటి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో, ఎంతో స్నేహభావంతో ఉండేవాడిని తెలియజేశారు, వృత్తి దైవంగా భావించే వారిని తెలిపారు, ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం, రాజేంద్ర, ఎంఈఓ పోకల తాతయ్య ,తమ్మిశెట్టి హేమ కిషోర్ తిరుమల అనిల్ కుమార్, తమ్మిశెట్టి మోహన్ బాబు, తిరుమల శేఖర్, మదన్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జంగారెడ్డిగూడెం పట్టణం ఉప్పలమెట్ట మహిళల హాస్టల్ బయట పరిసర ప్రాంతాలలో లేని భద్రత

జంగారెడ్డిగూడెం స్వర్ణసాగరం



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉప్పల మెట్ట మహిళల గురు కుల పాఠశాల హాస్టల్ బయట పరిసర ప్రాంతం చుట్టూ రాత్రివేళ చాలా అంధకారంలో ఉన్న పరిస్థితి కనబడుతుంది హాస్టల్లో పనిచేసిటువంటి ఉపాధ్యాయురాల్లు గాని వర్కర్స్ గాని రాత్రివేళ రాకపోకలకు చాలా అంధకారంగా మారిన పరిస్థితి హాస్టల్ చుట్టూ అడవిని తలపించే చెట్లు ఉండటం కారణంగా మందుబాబులు, ఆకతాయిలు, ఇది ఆసరా తీసుకొని హాస్టల్ కీ వచ్చి వెళ్లే ఉపాధ్యాయురాల్లును, వర్కర్స్ పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరికి వాళ్ళు సమర్థించుకుంటూ వారి పనిని చేసుకుంటూ వెళ్లడం వల్ల రోజు రోజుకి ఆకతాయిలా అల్లర్లు పెరుగుతూ ఉన్నవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారుహాస్టల్ బయట పరిసర ప్రాంతాలలో రాత్రివేళ విద్యుత్ దీపాలు లేకపోవడం.. సీసీ కెమెరాలూ లేకపోవడం వలన ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నవని ఆరోపిస్తున్నారుఈ గురుకుల పాఠశాలలో సుమారు 700 నుంచి 800 మంది మైనర్ విద్యార్థినిలు కలిగిన హాస్టల్ బయట చుట్టూ ఎటువంటి భద్రత పరమైన చర్యలు లేకపోవడం ఆకతాయిలకు అవకాశంగా మారింది అని ఆరోపిస్తున్నారు హాస్టలోపలే కాకుండా బయట కూడా సరైన భద్రతను కల్పించగలిగితే హాస్టల్లో పని చేసే ఉపాధ్యాయురాల్లుకు అదే విధంగా వర్కర్సకు హాస్టల్ లో ఉండే విద్యార్థినిలకు ఎటువంటి హాని కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు

# పరిశ్రమల స్థాపన కోసం భూముల పరిశీలన చేసిన ఏపీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామ రాజు . మరియు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 2

మడకశిర మండలం ఆర్ అనంతపురం గ్రామం దగ్గర పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు మరియు మడకశిర టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్, ఏపీ ఐ ఐ సి జెడ్ ఎం సువాన సోనీ , ఆర్డీవో ఆనంద్ కుమార్ మండల అధికారులతో కలిసి భూములను పరిశీలించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర పర్యటనలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో దాదాపు 4 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు నెలకొల్పుతామని వర్షాలు లేక బీడు భూములుగా ఉండడంవల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరగడం వల్ల సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తే రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున సంవత్సరానికి ఆదాయం వస్తుందని ఏపీ ఐ ఐ సి చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్,డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, జిల్లా కురుబ అధ్యక్షులు గోవిందప్ప నాయకులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు




### రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదాకారం

### ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట,స్వర్ణసాగరం, ఏప్రిల్02:

రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూర్యపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు.బుధ వారం,సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాహన చోదకులకు రాంగ్ రూట్ ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా,మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలరు.జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పమన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.గత పది రోజుల్లో రాంగ్ ప్రయాణం చేసిన 150 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.

## డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 2

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో బంగారుపాళ్యం సంత వీధిలోని ఎంపిపి పాఠశాలలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి విద్యార్థులకు నోటి ఆరోగ్యం గురించి వివరిస్తూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా పళ్ళు తోముకోవాలని నోరు ఆరోగ్యంగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది నిజముద్దీన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్లో అగ్ని ప్రమాదం



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 02 :

సూళ్లూరుపేట పట్టణంలో మహాదేవయ్య నగర్ లోనీ ప్రముఖ సూపర్ మార్కెట్లో మంటలు చెలరేగాయి.రద్దీగా ఉండే సూపర్ మార్కెట్లో సమయస్ఫూర్తితో వ్యవహరించిన అక్కడ సిబ్బంది తక్షణం కొనుగోలుకు దారులను బయటకు పంపేయడంతో ఎలాంటి నష్టం సంభవించలేదని సూపర్ మార్కెట్కు వచ్చిన కొనుగోలుదారులు మరియు యజమాని ఊపిరిపించుకున్నారు.వేసవికాలం కావడంతో అగ్నిమాపక శాఖ అధికారులు పట్టణంలో షాపింగ్ సెంటర్లు సూపర్ మార్కెట్లు అగ్నిమాపక భద్రత ఏర్పాట్లతో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని యజమానులను కోరారు.పట్టణంలోని దుకాణాలలో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు పాటించకపోతే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను మెరుగుపరుచుకునే విధంగా దుకాణాదారులకు సూచనలు జారీ చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఇందుకూరుపేట బిజెపి మండల అధ్యక్షులు కైలాసం



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 2

ఇటీవల రాష్ట్ర శాసనమండలికి బిజెపి నుంచి ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ను ఎంపిక చేయడం జరిగింది. బుధవారం ఆయన అమరావతి సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారంలో ఇందుకూరుపేట మండల పార్టీ జనతా పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,స్వర్ణసాగరం, ఏప్రిల్02:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే, బత్తుల లక్ష్మారెడ్డి,దామరచర్ల మండల కేంద్రంలో వాడపల్లి గ్రామంలో మరియు అడవిదేవుల పల్లి మండల కేంద్రంలో ప్రారంభించి లబ్ధి దారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా యంఎల్సీశంకర్ నాయక్ పాల్గొనన్నారు,నూతనగా ఎన్నికైనందున వారికి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేకా బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారు,ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో.పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందన్నారు.ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తాం

### సామాజికవేత్త మారంశ్రీనివాస్

మిర్యాలగూడ,స్వర్ణసాగరం, ఏప్రిల్ 02:

నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు.విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందం ఏర్పడి,నల్లమల అడవుల్లో ఒక రోజు కార్యక్రమంలో భాగంగాఅమరాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని, విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి ఐదువేల రూపాయల.విలువగల.స్టీల్ సామాన్లు, బిందెలు,బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెంచు గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యుత్ శాఖ బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.




## దుకాణదారులు పంచాయతీ కార్యదర్శి రమేష్ చంద్రకు వినతి పత్రం.



నాగలాపురం -స్వర్ణ సాగరం ఏప్రిల్ 02:

నాగలాపురం మేజర్ పంచాయతీ దుకాణాల సముదాయంలో ఉన్న గధులకు ప్రస్తుతం ప్రతి సంవత్సరం వేలం పాట నిర్వహిస్తున్నారు.దీనివల్ల ప్రతి సంవత్సరం అద్దె పెరుగుతున్నదని,ఇకపై బజారు వీదిలోని షాపింగ్ గధులను మూడు సంవత్సరాలకు ఒక సారి వేలం పాట నిర్వహించాలని,బాడుగలు తగ్గించాలని దుకాణాదారులు పంచాయతి కార్యదర్శి రమేష్ చంద్ర కు పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపి సాధ్యమైనంత వరకు సమస్యను పరిష్కరించడానికి చూస్తామని హామీ ఇచ్చారు.

## జనసేన నాయకులు కోర్టుకు హాజరు




వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 02

వరదయ్యపాలెం మండలం జనసేన నాయకులు బుధవారం సత్యవేడు కోర్టు హాజరు 2023 జూలై 11న వైసీపీ నాయకులు, వాలంటీర్లు పవన్ కళ్యాణ్ గారి దిష్టిబొమ్మను దగనం చేయడంతో నిరసనగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో అదే రోజున పవన్ కళ్యాణ్ చిత్రపటానికి బస్టాండ్ ఆవరణలో పాలాభిషేకం చేయడం జరిగింది దీనితో వైసిపి నాయకులు జనసేన కార్యకర్తలపై కక్ష పూర్వకంగా ఎనిమిది మంది జనసేన కార్యకర్తలపై క్రిమినల్ కేసు నమో చేయడం జరిగింది ఈ కేసులో ఈరోజు కోర్టుకు హాజరైన వారు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, శ్రీధర్, సాగర్, శేఖర్, జయకుమార్, జనార్ధన్, రాజేష్, యోగేష్, హాజరయ్యా,

## ఉచిత కంటి వైద్య శిబిరం

మిర్యాలగూడ,స్వర్ణసాగరం, ఏప్రిల్ 02:

మిర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి కంటి వైద్యశాల నందు శుక్రవారం,నాడు వైద్యశాల నాలుగోవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, కంటిశస్త్ర చికిత్స వైద్యులునిపుణులు వికాస్ కుమార్,ప్రభు చైతన్య,తెలియజేశారు, ఈయొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



### - కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

స్వర్ణ సాగరం డోర్నకల్,ఏప్రిల్ 02

తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ డీజే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని లింబ్యాతండ గ్రామ పరిధిలోని లచ్యతండాలో డీలర్ రాజారామ్ షాప్ నెంబర్ 03లో బుధవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్య శ్రీనివాస్ డీజే, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా కాశీరాం నాయక్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ (ఛింగ్), భానోత్ కోబల్ నాయక్ ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరంలా మారిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకొస్తున్నామన్నారు. అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు.రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు,పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకాన్ని అమలు చేయాలని,బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించి సహించేది లేదన్నారు. సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ గోవిందు నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్, బాదావత్ బద్దు నాయక్, గుగులోత్ మాన్సింగ్ బాపూజీ, బానోత్ దేవ్ సింగ్ నాయక్, భూక్య రవి నాయక్, భూక్య శ్రీను, బానోత్ పర్తి నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భుక్య బాలకృష్ణ నాయక్, వాంకుడోత్ సీతారాం నాయక్, రమేష్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### మార్కెట్లలో టారీఫ్‌ల అల్లకల్లోలం



దలాల్ స్ట్రీట్‌లో అమెరికా ప్రతీకార సుంకాల భయాలు అల్లకల్లోలం సృష్టించాయి. ఈ దెబ్బతో ఆర్థిక సంవత్సరం 2025–26 తొలి రోజు మంగళవారం ఒక్క పూటలోనే రూ.3.44 లక్షల కోట్ల మదుపర్ల సంపద హరించుకుపోయింది. ట్రంప్ నిర్ణయాలు ముఖ్యంగా ఐటి కంపెనీల ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయనే అంచనాలు ఆ రంగం షేర్లను కుప్పకూలేలా చేశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన బిఎస్‌ఇ సెన్సెక్స్ తుదకు 1,390 పాయింట్లు లేదా 1.80 శాతం పతనమై 76,024కు పడిపోయింది. సెన్సెక్స్ 76,882.58 పాయింట్ల నష్టం వద్ద ప్రారంభం కాగా.. ఓ దశలో 75,912 కనిష్టాన్ని తాకింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ–50 సూచీ 353.65 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 23,166కు దిగజారింది. బిఎస్‌ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.44 లక్షల కోట్లు ఆవిరి.. రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. మరోవైపు చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురు దిగుమతి ప్రధాన దేశంగా ఉండటంతో ధరల పెరుగుదల మార్కెట్లపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాలను చవి చూశాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. విఐలో కేంద్రం తన వాటాను 22.6 శాతం నుంచి 49 శాతానికి పెంచుకునేందుకు అంగీకరించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు 20 శాతం మేర లాభపడ్డాయి. ఎన్‌ఎస్‌ఇలో 20.15 శాతం ఎగిసి రూ.8.17 వద్ద ముగిసింది.

### పెరిగిన 900 రకాల మందుల ధరలు



దేశంలో 900 రకాల ఔషధ ధరలు తాజాగా పెరిగాయి. వీటిలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన అత్యవసర మందులున్నాయి. పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. 2023తో పోల్చితే 2024లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం సూచీ ఆధారంగా ఔషధ ధరలను గరిష్టంగా 1.74 శాతం పెంచినట్లు ఎన్‌పిపిఎ వెల్లడించింది. యాంటిబయాటిక్ అజిత్రోమైసిన్ 250 ఎంజి ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500ఎంజి ధర రూ.23.97కు పెరిగింది. అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన యాంటీబయాటిక్ డ్రై సిరప్ ధర ఒక్కో ఎంఎల్ గరిష్ఠ ధరను రూ.2.09గా నిర్ణయించారు. పెయిన్ కిల్లర్ డైక్లోఫెనార్ టాబ్లెట్ గరిష్ఠ ధర రూ.2.09కు, ఇబుప్రోఫెన్ 200ఎంజి ఒక టాబ్లెట్ ధర రూ.0.72 కాగా.. 400ఎంజి టాబ్లెట్ ధర రూ.1.22కు పెరిగింది. డయాబెటిస్‌కు వాడే డపాగ్లిఫ్లోజిన్ ప్లస్ మెట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ప్లస్ గ్లిమెపిరైడ్ ఒక టాబ్లెట్ ధర రూ.12.74కు చేరింది.

## ఆటో పరిశ్రమకు గుడ్‌న్యూస్..
# కీలక నిర్ణయం దిశగా భారత్!

భారతదేశం– అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోవచ్చు. అమెరికన్ ఆటో విడిభాగాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వీటిపై 10 శాతం నుండి 15 శాతం వరకు కస్టమ్స్ సుంకం విధిస్తున్నారు. దీని సగటు రేటు 11 శాతం. అమెరికా ఆటో విడిభాగాల ధర ఎక్కువగా ఉండటం వల్ల వాటిపై సుంకాలను తొలగించినప్పటికీ, భారత మార్కెట్లో దేశీయ పరిశ్రమకు ఎటువంటి హాని జరగదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇటీవల భారతదేశం – అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరిగింది. దీనిలో ఆటోమొబైల్స్ కంటే ఆటో విడిభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక, ప్రభుత్వం అధికారులు తెలిపిన ప్రకారం.. భారతదేశం అమెరికా నుండి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ అడుగు వేస్తున్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు 7 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఇది మొత్తం ఎగుమతుల్లో మూడో వంతు. అదే సమయంలో భారతదేశం అమెరికా నుండి 1.5 బిలియన్ల విలువైన ఆటో విడిభాగాలను దిగుమతి చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశం దిగుమతి



సుంకాన్ని తగ్గిస్తే, అది వాణిజ్య సంబంధాలను మరింత సమతుల్యం చేయగలదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం ఆటో విడిభాగాల దిగుమతి సుంకం ప్రణాళిక ప్రభావాన్ని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ అంశంపై గత వారం న్యూఢిల్లీలో రెండు దేశాల అధికారులు సమావేశమయ్యారు. అక్కడ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మరింత వ్యూహంపై అంగీకారం కుదిరింది. దీని కింద రాబోయే వారాల్లో ఒక రౌండ్ వర్చువల్ సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి దశను 2025 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## గాల్లో ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్..
# ప్రత్యేకతలు తెలిస్తే మైండ్ బ్లాంక్

గాల్లో తేలిపోయే టెక్నాలజీ వచ్చేసింది. హాయిగా.. హుషారుగా గాల్లో చక్కర్లు కొట్టే వండర్ ఫుల్ ఫీల్‌ను సొంతం చేసుకోవాలనుకుంటే చలో చైనా అనాల్సిందే. ఇలా గాల్లో ఎగిరే ట్యాక్సీలకు చైనా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఎస్..చైనాలో పైలట్ అవసరంలేని ఫ్లయింగ్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తున్నారు . అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అందుకు అనుమతిని కూడా ఇచ్చేసింది . ఆకాశ వీధిలో ఎంచక్కా చక్కర్లు కొడుతోన్ ఎగిరే ట్యాక్సీల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.మామా ..ఇట్టాంటి ట్యాక్సీలు మన దగ్గర ఎప్పటికి వస్తాయంటూ కామెంట్ల మోత కూడా మోగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ , క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్.. ఫ్లయింగ్ కార్లను ప్రమోట్ చేస్తోంది చైనా . ఈహ్యాంగ్ హెూల్డింగ్స్, హెఫీ హే రెండు ఎయిర్ లైన్ సంస్థలు ఫ్లయింగ్ ట్యాక్స్ పర్మిషన్ దక్కించుకున్నాయి. అర్బన్ ఏరియాల్లో , టూరిస్ట్ స్పాట్లలో ఫ్లయింగ్ ట్యాక్సీల సందడి అల్రెడీ మొదలైంది. స్థానికులే కాదు విదేశీయులు కూడా ఫ్లయింగ్ ట్యాక్సీలను చూసి ఫిదా అవుతున్నారు. గమ్మత్తుగా వుందని గాల్లో తేలిపోతున్నారు. గాల్లో ఎగిరే వాళ్లకు ఆనందం. ఫ్లయింగ్ ట్యాక్సీ ఆపరేటర్లకు ఆదాయమే ఆదాయం. ఆదిలోనే క్రేజ్ అదిరిపోతుంది. ఫ్లయింగ్‌ట్యాక్స్ ప్రాజెక్ట్‌తో దండిగా రాబడి పెంచుకునేలా ప్రమోషన్ పై ఫోకస్ పెట్టింది చైనా. గాల్లో ఎగిరే ఈ ఫ్లయిట్లను చూసి అబ్బురపడిన అరబ్బులు అల్రెడీ బారీగా



ఆర్డర్లు ఇచ్చారనేది టాక్.

## రిజ్వాన్, బాబర్ విఫలం..
# పాకిస్తాన్‌ను చిత్తు చేసిన న్యూజిలాండ్

పాకిస్తాన్ క్రికెట్ జట్టు రాత మారటం లేదు. వరుస ఓటముల తో చతికిల పడ్డ పాక్.. తాజాగా న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ పరాజయం పాలైంది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టుకు సిరీస్ సమర్పించుకుంది. కాగా ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా సారథ్యంలో టీ20 సిరీస్‌లో 4–1తో ఘోర పరాభవం చవిచూసింది. అనంతరం.. రిజ్వాన్ కెప్టెన్సీలో శనివారం తొలి వన్డే ఆడిన పాక్.. 73 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో బుధవారం ఇరుజట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా.. నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగతా వాళ్లలో హెన్రీ నికోల్స్(22), ముహమ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా.. మిచెల్ హే దంచికొట్టాడు.

### సెంచరీకి ఒక్క పరుగు దూరంలో

ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. సెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయినప్పటికీ.. కివీస్ మెరుగైన స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో మొహమ్మద్ వసీం జూనియర్, సూఫియాన్ ముకీమ్ రెండేసి వికెట్లు తీయగా..



ఫాహిమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, హ్యారిస్ రవూఫ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

### పేకమేడలా కుప్పకూలిన టాపార్డర్

ఇక లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ ఆరంభం నుంచే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (1), ఇమామ్ ఉల్ హక్(1)తో పాటు బాబర్ ఆజం కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరారు. సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా.. తయ్యబ్ తాహిర్ 13 పరుగులు చేశాడు. ఇలా బ్యాటర్లంతా విఫలమైన వేళ..బౌలింగ్ ఆల్‌రౌండర్ ఫాహిమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగాడు. 80 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్సల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లోనే 51 పరుగులతో అలరించాడు. వీరిద్దరి అర్ధ శతకాల కారణంగా పాక్ అవమానకర నుంచి తప్పించుకుంది. 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి.. 84 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

### ఐదేసిన బెన్ సీర్స్

కివీస్ బౌలర్లలో రైటార్మ్ పేసర్ బెన్ సీర్స్ ఐదు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించగా.. జేకబ్ డఫీ మూడు, నాథన్ స్మిత్, విలియం ఓరూర్కీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. కివీస్ బ్యాటర్ మిచెల్ హేకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఈ విజయంతో మరో వన్డే మిగిలి ఉండగానే బ్రేస్‌వెల్ బృందం పాక్‌పై వన్డే సిరీస్ గెలుపు నమోదు చేసింది. ఇరుజట్ల మధ్య ఏప్రిల్ 5 నాటి నామమాత్రపు వన్డేతో పాక్ కివీస్ టూర్ ముగుస్తుంది. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025లో రిజ్వాన్ బృందం న్యూజిలాండ్, టీమిండియా చేతుల్లో ఓడింది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో గెలుపు అన్నదే లేకుండా ఈ వన్డే టోర్నీని ముగించింది. తాజాగా న్యూజిలాండ్ పర్యటనలోనూ మరోసారి చెత్త ప్రదర్శనతో వన్డే సిరీస్ చేజార్చుకుంది.

### రాజస్థాన్ రాయల్స్‌కు గుడ్ న్యూస్



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో తొలి రెండు మ్యాచ్‌ల్లో (సన్‌రైజర్స్, కేకేఆర్) ఓడి, ఆతర్వాతి మ్యాచ్‌లో గెలిచిన (సీఎస్‌కే) రాజస్థాన్ రాయల్స్ ఏప్రిల్ 5న ఛండీఘడ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఆ జట్టుకు శుభవార్త అందింది. పూర్తి ఫిట్‌నెస్ లేని కారణంగా తొలి మూడు మ్యాచ్‌ల్లో వికెట్‌కీపింగ్‌కు, కెప్టెన్సీకి దూరంగా ఉన్న సంజూ శాంసన్ పంజాబ్ మ్యాచ్‌తో వికెట్‌కీపింగ్ మరియు కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి చేపట్టనున్నాడు. ఈ మేరకు శాంసన్‌కు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. చేతి వేలు ఫ్రాక్చర్ కారణంగా శాంసన్ తొలి మూడు మ్యాచ్‌ల్లో కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితం కావడంతో శాంసన్ కెప్టెన్సీని కూడా వదులుకుని ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగాడు. శాంసన్ గైర్హాజరీలో రియాన్ పరాగ్ రాయల్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో కెప్టెన్సీ, వికెట్‌కీపింగ్ బాధ్యతలకు దూరంగా ఉన్న శాంసన్ బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించాడు. ఎస్‌ఆర్‌హెచ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 66 పరుగులు చేశాడు. ఆతర్వాత కేకేఆర్‌పై 11 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 13 పరుగులు చేశాడు. చివరిగా సీఎస్‌కేతో ఆడిన మ్యాచ్‌లో 16 బంతుల్లో ఫోర్, సిక్సర్ సాయంతో 20 పరుగులు చేశాడు. కాగా, కెప్టెన్‌గా రియాన్ పరాగ్ అనుభవారాహిత్యం రాయల్స్ ఆడిన తొలి మూడు మ్యాచ్‌ల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. కీలకమైన సమయాల్లో పరాగ్ మంచి నిర్ణయాలు తీసుకోలేకపోయాడు. సీఎస్‌కేతో మ్యాచ్‌లో రాయల్స్ గెలిచింది కానీ, ఆ మ్యాచ్‌లో ఓడుంటే మాత్రం పరాగ్‌పై అందరూ దుమ్మెత్తిపోశేవారు. ఆ మ్యాచ్‌లో పరాగ్ మంచి టచ్‌లో ఉన్న జోఫ్రా ఆర్చర్‌ను కాదని చివరి ఓవర్‌ను సందీప్ శర్మకు ఇచ్చాడు (బౌలింగ్). ఆ ఓవర్‌లో సీఎస్‌కే 20 పరుగులు చేయాల్సి ఉండగా.. సందీప్ శర్మ ఎలాగోలా మేనేజ్ చేసి 13 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

## స్పోర్ట్స్

### ముంబైని వదిలేసిన యశస్వి జైస్వాల్..
### కొత్త జట్టుతో దేశవాళీ క్రికెట్




**ముంబై:** దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుతో యశస్వి జైస్వాల్ ఆడనున్నాడు. 2024–2025 సీజన్‌లో ముంబై జట్టు తరపున జైస్వాల్ ఆడిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన రంజీ ట్రోఫీ టోర్నీలో ముంబై తరపున జైస్వాల్ ప్రాతినిధ్యం వహించాడు. అయితే తన కెరీర్‌లో భారీ మార్పు చేసుకున్నాడతను. అండర్–19 క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి ముంబై తరపున ఆడిన ఆ టీమిండియా ఓపెనర్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడేందుకు డిసైడ్ అయ్యాడు. వచ్చే సీజన్ నుంచి అతను గోవా తరపున ఆడనున్నాడు. దీని కోసం అతను ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్టేట్ క్రికెట్‌ను మార్చుకోనున్నట్లు అతను తెలిపాడు. ఇటీవల ముంబై ప్లేయర్లు అర్జున్ టెండూల్కర్, సిద్దేశ్ లాడ్‌లు.. స్వరాష్ట్రాన్ని వీడి గోవా తరపున రంజీలో ఆడిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నుంచి తిరిగి వచ్చిన తర్వాత జైస్వాల్ దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరపున రంజీలో ఆడాడు. టీమిండియా ప్లేయర్లు కచ్చితంగా దేశవాళీ టోర్నీల్లో ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టిన విషయం తెలిసిందే. దీంతో రంజీ ట్రోఫీలో జైస్వాల్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఆడారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున జైస్వాల్ ఆడుతున్నాడు. కానీ ఇప్పటి వరకు అతను పెద్దగా స్కోర్ చేయలేదు. మూడు మ్యాచుల్లో అతను కేవలం 34 రన్స్ మాత్రమే చేశాడు. అత్యధిక స్కోరు 29 మాత్రమే. కొత్తగా వచ్చిన పవర్‌ప్లే రూల్స్‌తో జైస్వాల్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత 18 ఇన్నింగ్స్‌లో అతను 8 సార్లు మొదటి మూడు ఓవర్లలోనే ఔటయ్యాడు. 2024 సీజన్‌లో జైస్వాల్ 31 సగటుతో 435 రన్స్ స్కోర్ చేశాడు. దాంట్లో ఓ సెంచరీ, ఫిఫ్టీ ఉన్నాయి. గత రెండు సీజన్ల నుంచి జైస్వాల్ అటాకింగ్ ఆట తీరు 70 శాతం తగ్గినట్లు అంచనా వేశారు.



## మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మాములుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.



## వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.

## హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.





## హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.